జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 6 | జూన్ | 2025 ◆ పేజీలు : 4

## గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 5, ప్రజా జ్యోతి :** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఏబిసిడి డ్రైవ్, భూభారతి రెవెన్యూ సదస్సులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా, బడిబాట గ్రామసభల నిర్వహణ , వనమహోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఏబిసిడి డ్రైవ్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

**ఏ - అజోల్లా పెంపకం**

పశువులకు పోషకాహారం

మిగతా 2 లో...

సింగరేణిలో జరుగుతున్న మెడికల్ బోర్డు పేరిట ఓ మహిళ వసూళ్లకు పాల్పడిందని అనుమానంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆమెను గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే సంస్థ పేరును వాడుకుంటూ అవినీతికి పాల్పడుతున్న కొందరి పట్ల యాజమాన్యం, ఏసీబీ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని రోజుల క్రితం సంస్థ ఉద్యోగి అయినా అన్నబోయిన రాజేశ్వరరావు ను కొన్ని ఆధారాలతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఉద్యోగిని విచారించగా.. అతను కొందరి పేర్లు వెల్లడించినట్టు తెలుస్తోంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# ఏసీబీ అదుపులో... మహిళ...

2 లో..

- సింగరేణి మెడికల్ బోర్డు పేరిట వసూళ్లకు పాల్పడినట్టు అనుమానం..
- రాజేశ్వరరావు విచారణలో ఈమె పేరు వెల్లడించినట్టు సమాచారం
- సంస్థ ఉద్యోగి కాకపోవడంతో పలు అనుమానాలు..
- సింగరేణి వ్యాప్తంగా వరుస దాడులు జరిగే అవకాశం..
- జాబితాలో ఓ ఎస్సీ, ఎస్టీ నేతతో పాటు ఐఎన్టియుసి నాయకుడు..?
- యాజమాన్యం చేతిలో ఈ ఇరువురి ఆస్తుల చిట్టా..

## నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం


- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చైర్మన్ ,ఎం డీ ఎన్.బలరామ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05, ప్రజాజ్యోతి :** ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ చైర్మన్,ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్స్ ను

మిగతా 2 లో...

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇల్లందు పట్టణంలో 20 మంది

మిగతా 2 లో...

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

లబ్ధిదారులకు రూ. 6.70 లక్షలు, మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 16.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, నాయకులు గందె సదానందం, నాయకులు పులి సైదులు, జాఫర్, సుదర్శన్ కోరి, ఇబ్రహీమ్, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, మున్నా, వారా రవి, నాగార్జున, మాజీ సర్పంచ్ లు పాయం స్వాతి, కల్తీ పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం







(మొదటి పేజీ తరువాయి...)

మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని, అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితర వాటిపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని చెప్పారు. కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

# గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అందించేందుకు అజోల్లా సాగు ప్రోత్సహించాలని దీనికి గాను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి వద్దనే నిరుపయోగంగా ఉన్న డ్రమ్ములు, ట్యాంకులలో అజోల్ల సాగు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

### బి - బయోచార్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బయోచార్ తయారు చేసి వ్యవసాయంలో ఉపయోగించడం ద్వారా మట్టిలో జీవన సారాన్ని పెంచి, అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

### సి - కంపోస్టింగ్

మట్టి ద్వారా ఇటుకలు తయారీ పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఐదు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా ఐదు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టితో ఇటుకలు తయారుచేసి ప్రహరీ గోడలు నిర్మించే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

### డి - డిగ్గింగ్ సోక్ పిట్

అన్ని ప్రధాన రహదారులు , కార్యాలయాలలో రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిల్వకుండా ప్రతి చోటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### ఎఫ్ - పామ్ పాండ్స్

జిల్లావ్యాప్తంగా ప్రతి వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలని, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి మొదటి అడుగుగా ఈ ఫామ్ పౌండ్స్ ఉపయోగపడతాయన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సులు

వివిధ రకాల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతులతో అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఏ సర్వే నెంబర్లు సమస్యలు వస్తున్నాయో, ఎంతమంది వస్తున్నారు. దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా గ్రౌండింగ్ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ట్రక్కుల ఇసుక అవసరం అవుతుందో ఎంపీడీవోలు తాసిల్దారులకు నివేదికల అందజేయాలన్నారు. తాసిల్దార్లు , ఏడి మైన్స్ అధికారులు సమన్వయంతో అమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక రవాణాను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణా కు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

### బడిబాట

రేపటినుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో బడిబాట గ్రామసభలు నిర్వహించి విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని, మధ్యలో బడి మానివేసిన పిల్లల వివరాలు నమోదు చేసి వారి తల్లిదండ్రులతో మాట్లాడి అర్హత కలిగిన తరగతుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### బక్రీద్ పండగ ఏర్పాట్లు

బక్రీద్ పండగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందు లు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

### వన మహోత్సవం :

జూలై 1 నుండి ప్రారంభమయ్యే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రదర్శనలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు మాత్రమే నాటాలని ఆదేశించారు. రాబోయే సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వెదురు సాగు చేసే విధంగా పోడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలోని అన్నపు రెడ్డిపల్లి గ్రామంలో వెదురు సాగు ద్వారా అధిక లాభాలు గడిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా అధికంగా వెదురు సాగు చేపట్టి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని కలెక్టర్ కోరారు. అటవీ భూమిని ఉపయోగించుకొని ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చు పోడు రైతులకు తెలియజేశాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కలెక్టర్ తెలిపారు.

## ఏసీబీ అదుపులో ఓ మహిళ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 5, (ప్రజాజ్యోతి):** సింగరేణిలో జరుగుతున్న మెడికల్ బోర్డు పేరిట ఓ మహిళ వసూళ్లకు పాల్పడిందని అనుమానంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆమెను గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే సంస్థ పేరును వాడుకుంటూ అవినీతికి పాల్పడుతున్న కొందరి పట్ల యాజమాన్యం, ఏసీబీ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని రోజుల క్రితం సంస్థ ఉద్యోగి అయినా అన్నబోయిన రాజేశ్వరరావు ను కొన్ని ఆధారాలతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఉద్యోగిని విచారించగా.. అతను కొందరి పేర్లు వెల్లడించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే అధికారులు గురువారం రుద్రంపూర్ కి చెందిన ఓ మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే ఈ మహిళ సంస్థ ఉద్యోగి కాకపోవడంతో పలువురు ఈ అదుపుపై భిన్నాభిప్రాయాలు వ్యక్త పరుస్తున్నారు. సంస్థ ఉద్యోగి కానీ వ్యక్తులు ఇందులో ప్రమేయం ఎంతవరకు అని అనుమాన పడుతున్నారు. అయితే సదరు మహిళ కార్మిక కుటుంబానికి చెందిన వారసురాలేనని తెలుస్తోంది. అదుపులో ఉన్న మహిళ తల్లి కొత్తగూడెం ఏరియాలోని ఓ మైన్ కు సంబంధించిన ప్రాజెక్టు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈమె తల్లి కనుసనల్లోనే ఈ వ్యవహారమంతా జరిగినట్టు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే నేపథ్యంలోనే రాజేశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు మరి కొంతమంది యూనియన్ లీడర్లను, ఉద్యోగులు, అధికారులు, మధ్యవర్తులను అవినీతి నిరోధక శాఖ అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన మెడికల్ బోర్డు, బదిలీలు, కొత్త ఉద్యోగాల పేరిట మోసాల వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఎంతవరకు అన్న అంశాలను లోతుగా పరిశీలిస్తున్నారు. ఇందులో ప్రధానంగా కొత్తగూడెం కేంద్రంగా ఎక్కువ మొత్తం లో తతంగం నడిచినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నట్టు సమాచారం. దీంతో ఈ ప్రాంత నాయకులు, ఉద్యోగుల పైన వరుస దాడులు జరిగే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలుపుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఓ ఎస్సీ, ఎస్టీ నాయకునితోపాటు, ప్రస్తుతం ఐఎన్టీయూసీ సంఘంలో కొనసాగుతున్న ఉద్యోగ నేతపై ఏసీబీ దాడి జరిగే అవకాశం ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఇరువురి నేతల లావాదేవీలు, ఆస్తుల వివరాలు, తదితర వాటిపైన సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి యాజమాన్యానికి నివేదిక ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ నివేదికలో కళ్ళు చెదిరిపోయే అంకెల విలువలు ఉన్నట్టు తెలుస్తోంది. ఓ సాధారణ ఉద్యోగిగ కొనసాగుతున్న ఐఎన్టియుసి నేతకు ఇన్ని కోట్ల రూపాయల ఆస్తులు, విద్యాసంస్థలో భాగస్వామ్యం, వరంగల్ పరిసర ప్రాంతంలో ఎకరాల కొద్ది విలువైన భూమి వివరాలు చూసి మతి పోవాల్సిందేనని సింగరేణి భవన్ లో చర్చ నడుస్తుంది. దీనిపై యాజమాన్యం త్వరగా నిర్ణయం తీసుకుంటే ఇక సింగరేణి వ్యాప్తంగా వరుస ఏసీబీ దాడులు జరిగే అవకాశం ఉండబోతుంది.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం కల్చరల్ , జూన్ 5(ప్రజాజ్యోతి ):** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యబలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్





**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :** నాటిన ప్రతి ఒక్క మొక్కను తప్పనిసరిగా సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కోరారు. గురువారం 100 రోజుల కార్యచరణ ప్రణా ళికలో భాగంగా ఇల్లందుల పాడు చెరువులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను మహిళా సంఘం, మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 రోజుల కార్యచర ణ ప్రణాళిక లో భాగంగా ఇల్లందుల పాడు చెరువు కట్టపై సుమారుగా 800 లకు పైగా మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఈ మొక్కలను అమృత్ మిత్రలు సంరక్షిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరోజు ఒక కార్యక్రమం చేపట్టను న్నట్లు తెలిపారు. అదేవిధంగా చెరువు లో ఎలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవ ద్దని ప్రజలకు సూచించారు. అనంత రం మొక్కలను నాటారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అంకుషా వలి, మున్సిపల్ అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మనిషి ప్రకృతిని కాపాడాలి





**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :** ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి ప్రకృతిని కాపాడాలని ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జిఎం రామస్వామి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలతో పాటు జిఎం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థ పునరుద్ధరణ అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మన చుట్టు ఉన్న పర్యావరణాన్ని కాపాడడంలో మనవంతుగా పరిసరాలతో పాటు మన మనసులను శుద్ధి చేసుకోవాలని సూచించారు. మనందరం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండేలా చుసుకోవాలని అందుకే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మనం నిత్యం వాడే వస్తువులలో ఫ్లాస్టిక్ ను సాధ్యమైనంతగా దూరంగా ఉంచాలని, పర్యావరణ రహిత సమాజాన్ని రాబోయే తరానికి అందించడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజీఎం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వి. నరసింహరాజు, డిజీఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజీఎం సివిల్ రవికుమార్, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, పర్చేస్ అధికారి దిలీప్, నాణ్యత అధికారి రామదాసు, యూనియన్ ప్రతినిధులు జె. వెంకటేశ్వర్లు, లచ్చిరామ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు





**బూర్గంపహాడ్, జూన్ 5, ప్రజా జ్యోతి :** ఐటిసి పిఎస్పిడి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ఎంఎస్ కె అనుబంధ స్వచ్ఛంద సంస్థలు ఎస్ఎస్జిఎస్, మైరాడ, వాష్, ఐజిడి, ప్రథమ్, బంధన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ చెరువు వద్ద పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటడం జరిగింది. చెరువు పరిసరాలలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలలో మొక్కలు నాటింపు కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి శుభ్రత పై మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఐటిసి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం పట్ల బాధ్యత ప్రకృతి పరిరక్షణలో మహిళల పాత్రను వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కే. బాలయ్య ఎంపీడీవో జములా రెడ్డి, ఐటిసి పిఎస్పిడి ప్రతినిధి చంగల్ రావు, ఎమ్మెస్కే ప్రతినిధి గీత, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి వావ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్, జూన్ 5,ప్రజా జ్యోతి :** ఐటిసి పిఎస్పిడి ఆర్థిక సహకారంతో ఈశ్రీ ఫౌండేషన్ వావ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ పంచాయతీ కార్యాలయ సిబ్బందితో కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వావ్ ప్రతినిధి రోజా మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ వాడకం వలన నష్టాలు, పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఆహార పదార్థాలు కలుషిత మవుతున్నాయని తద్వారా అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం డాక్టర్లు, ఆశా వర్కర్లతో కలిసి పలు కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వావ్ ప్రతినిధులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





## మైనారిటీ గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :** ఇల్లందు పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్ అన్నారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ విభాగాలలో మైనారిటీ, నాన్ మైనారిటీలకు కొన్ని పరిమిత సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు నేరుగా మైనారిటీ కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, తమ సర్టిఫికెట్లు అందచేయాలని కోరారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి పేద, మధ్య తరగతి వాళ్ళు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9666286874, 9866401175 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్కరూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రకా రెడ్డి కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మొక్కలకు ప్రతి రోజు నీరు పోస్తూ వాటిని కాపాడడం వల్ల ప్రపంచంలో పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలతో పాటు జీవరాసులు బ్రతుకుతాయని, పల్లెలు, గ్రామాలు పచ్చదనంతో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నర్సయ్య, కలవల సుధాకర్, సిహెచ్. నవీన్, పొన్నం. అనిల్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్స్ 42శాతం అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు



**బూర్గంపహాడ్, జూన్5, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు డిమాండ్ చేశారు. బీసీలకి 42 శాంతం రిజర్వేషన్స్ కల్పించే అంశం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధాన పరమైన ప్రకటన చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్స్ పార్టీ పరంగా కాకుండా బీసీలకు న్యాయ పరమైన గౌరవప్రదంగా 42 శాంతం పెంచాలని అన్నారు. బీసీ బిల్లుకు ఇబ్బందులు రాకుండా న్యాయపరమైన భద్రత కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలిపారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు త్వరితగతిన అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- అందరూ ఫ్రైడే డ్రైడే పాటించాలి





**చర్ల, జూన్05, ప్రజాజ్యోతి:** చర్ల మండలం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లెనిన్ కాలని, కందిపాడు గ్రామాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఎనబై రెండు మంది ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు. రోగులను పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగర్తల గురించి డాక్టర్ శ్రీధర్ గ్రామస్తులకు వివరించారు. లెనిన్ కాలని మలేరియా ప్రభావిత ప్రాంతంలో ఉన్నది కనుక ఎవరికి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చూచించారు. దోమలు పెరగకుండా చూసుకోవాలని ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందరు ఫ్రైడే డ్రై డే పాటించాలని దోమ తెరలు వాడాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యంసిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్, హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, తులసి, హెల్త్ అసిస్టెండ్ స్వరూప, యంసిహెచ్ స్టాఫ్ నర్స్ దీక్షిత, ఆశ కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

# పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు - సీఐ




**టేకుల ప ల్లి, జూన్0 5 , ప్రజాజ్యోతి:** ఆవులను,పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ తాటిముల సురేష్ హెచ్చరించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఆవులు,పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి మండలం, గ్రామంలో నిత్య వాహన తనిఖీలు నిర్వహిస్తూ అనుమతి లేకుండా ఆవులు గాని, పశువులను ట్రాలీ లో కబేలాలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. 24 గంటలు పోలీసులు అక్రమ రవాణాపై నిఘా పెడుతూ పశువుల అక్రమరవాణా అరికట్టడం జరుగుతుందన్నారు.

# 3, 5, 8 తరగతుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, జూన్ 5(ప్రజాజ్యోతి ):** 2025-26 విద్యాసంవత్సరానికి బెస్ట్ అవాలబుల్ పథకం ద్వారా జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు 3, 5, 8 తరగతుల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో 3వ తరగతికి 38, 5వ తరగతికి 20, 8వ తరగతికి 19 సీట్లు మొత్తం 77 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు సహాయ గిరిజన సంక్షేమశాఖ అధికారి దమ్మపేట, భద్రాచలం, ఇల్లెందు కార్యాలయాల నుంచి లేదా డీడీటీ డబ్ల్యు, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నుంచి పొందాలని, ఈ ఫారా నికి విద్యార్థి కులం, నివాసం, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1.50లక్షలు గ్రామీణ ప్రాంతాల వారు, రూ.2 లక్షలు పట్టణ ప్రాంతాల వారు కలిగి ఉన్న మీసేవా ధృవీకరణ పత్రాలు దరఖాస్తుకు జతపరిచి 17వ తేదీలోగా ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ ప్రవేశాలు లాటరీ పద్ధతిలో 20న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పైన తెలిపిన గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని పీవో కోరారు.



# పక్కదారి పడుతున్న బాల్యం

## చదువుకోవాల్సిన వయసులో మద్యం..
## ప్రేమ వ్యవహారాలకు బానిసవుతున్న వైనం...
## పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న తల్లిదండ్రులు...

*బూర్గంపాడు, జూన్ 5, ప్రజాజ్యోతి*

చదువుతోపాటు ఆటపాటలతో హాయిగా గడపాల్సిన బాల్యం పక్కదారి పడుతుంది చదువుపై శ్రద్ధ పెట్టవలసిన చిన్నారులు దావతుల మోజులు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు వయసుతో సంబంధం లేకుండా మద్యానికి బానిస అవుతున్నారు. సినిమాలు సెల్ ఫోన్లు మాయలో పడి పసితరుణంలో ప్రేమ వ్యవహారాలు సాగిస్తున్నారు. చిన్న వయసులోనే స్నేహితులతో కలిసి విలాసవంతమైన విందులు చేసుకోవడం పిల్లల జీవితంలో భాగంగా మారింది. నేటి చిన్నారులకు తమ తమ పనుల్లో బిజీగా మారిన తల్లిదండ్రులు పిల్లల గురించి పట్టించుకోకపోవడం వారు పెడదారులు తొక్కుతున్నారు. తెలిసి తెలియనిస్కూల్ వయసులోనే విద్యార్థులు ప్రేమ వలలో చిక్కుకుంటున్నారు. ఆన్లైన్ క్లాసులు పుణ్యమా అని ఫోన్ కొనియడంతో వారు చాటింగ్ చేస్తూ బడి వయసులోనే ప్రేమ వలలో చిక్కి ఇంట్లో నుండి వెళ్లిపోయి పెళ్లి దాకా వెళ్తున్నారు 15 ఏళ్లలోపు వారు సైతం మద్యం సిగరెట్ గంజాయి బానిసలవుతున్నారుభయం లేకపోవడం కారణమా...గతంలో గురువులు తల్లిదండ్రులు అంటే పిల్లలు భయపడేవారు ప్రస్తుతం తల్లిదండ్రులు అతి గారాబంతో తల్లిదండ్రులంటే చిన్నారులకు భయం లేకుండా పోయింది. ఉపాధ్యాయులు విద్యార్థులను ఏమన్నా అంటే తల్లిదండ్రులు వెళ్లి గొడవ పెట్టుకునే పరిస్థితి ఉంది. దీంతో ఉపాధ్యాయుల సైతం మెదలకుండా ఉండి పోతున్నారు. తల్లిదండ్రుల్లోనే మార్పు వస్తేనే....తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫోన్లో బైకులు డబ్బులు ఇచ్చి కళాశాలకు పంపితే సరిపోతుందని భావించుకోవడంతోనే విద్యార్థులు పక్కదారి పడుతున్నారు. తాముపడుతున్న కష్టాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించవలసి ఉంది. పిల్లలు ఎటు పోతున్నారో తల్లిదండ్రులు ఒక కంట కనిపెట్టాలి. పిల్లల బాగోగులను ఉపాధ్యాయుల ద్వారాతెలుసుకోవాలి. విద్యార్థి ప్రవర్తనలో మార్పు కనిపిస్తే ఉపాధ్యాయుల సూచనలు సలహాలుతీసుకోవాలి.



# ఐటీసీ వావ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణంపై శ్రమదానం



**భద్రాచలం, జూన్ 5(ప్రజాజ్యోతి ):** భద్రాచలం గోదావరి ఘాట్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఐటీసీ వావ్ ఈశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రమదానం, సైన్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఆర్డీవో దామోదరరావు ముఖ్యఅతిధిగా హాజరై పర్యావరణ రక్షణపై యాత్రికులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ స్పెషలాఫీసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కామేశ్వరరావు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ ప్రతిఒక్కరూ నివారణకు మొక్కలు నాటాలని, బావితరాలకు మంచి పర్యావరణం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు, ఐటీసీ వావ్ ఈశ్రీ సభ్యులు, యాత్రికులు పాల్గొన్నారు.